తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 26 జూన్ 2024

పేజీలు : 08

Follow :

# భూ నిర్వాసితుల ఆందోళన అరణ్య రోదన

- భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించని అధికారులు
- రిజర్వాయర్ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు
- ప్రజా ప్రభుత్వం పై కోటి ఆశలతో భూ నిర్వాసితులు
- ప్రజా ప్రభుత్వంలో సమస్యలు ఎందుకు పరిష్కారం అయిత లేవు
- పునరావాసం కల్పించని ప్రభుత్వం
- రిజర్వాయర్ కాంట్రాక్టర్ మంత్రి అయినా తీరని భూ నిర్వాసితుల సమస్యలు
- భూ నిర్వాసితులు ధర్నా చేస్తుంటే బెదిరింపు చర్యలకు దిగుతున్న రిజర్వాయర్ కాంట్రాక్టర్ సిబ్బంది



**మర్రిగూడ, జూన్ 25, జనం సాక్షి:** మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం రిజర్వాయర్లు లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించకుండా, నర్సిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే దారిని మూయడానికి రిజర్వాయర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు, మంగళవారం భూ నిర్వాసితులు పనులను అడ్డుకున్నారు, ప్రభుత్వం పునరావాసం కల్పించకుండా తమకు రావలసిన ఆర్ అండ్ ఆర్, పూర్తిగా భూముల నష్టపరిహారం ఇవ్వకుండా గ్రామానికి వెళ్లి దారి మూసివేస్తే నర్సిరెడ్డి గూడెం ముంపుకు గురవుతుందని భూ నిర్వాసితులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, గత ప్రభుత్వం తమకు రావలసిన పూర్తి నష్టపరిహారాన్ని, పునరావాసాన్ని ఏర్పాటు చేయలేదని కోటి ఆశలతో ప్రజా ప్రభుత్వాన్ని స్వాగతిస్తే తమకు ఇంకా న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబెట్టుకోవాలని, ప్రజా ప్రభుత్వంలో తమ సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు అర్థం కావడం లేదని వారు అన్నారు, రిజర్వాయర్ కోసం పూర్వకాలం నుంచి నివసిస్తున్న ఊరిని భూములను, ఆప్తులను సర్వం కోల్పోయి రిజర్వాయర్ కోసం భూములు ఇస్తే మాకేంది గతి అని వారు ప్రశ్నిస్తున్నారు, గత ప్రభుత్వంలో రిజర్వాయర్ కాంట్రాక్టర్ రాఘవ కంపెనీ గత ప్రభుత్వానికి మధ్య బిల్లుల సమస్యతో రిజర్వాయర్ పనులను ఆపింది ఆ కంపెనీ, కానీ ప్రజా ప్రభుత్వంలో మంత్రి కి చెందిన రాఘవ కంపెనీ ఇప్పుడు ఎందుకు తమ సమస్యలను పరిష్కరించుకోవడంలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు, రిజర్వాయర్ కోసం సర్వం కోల్పోయి తమకు రావలసిన ఆర్అండ్ఆర్, పునరావాసం, భూముల నష్టపోయారని అడుగుతుంటే రిజర్వాయర్ కాంట్రాక్టర్ సిబ్బంది తమని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా ప్రజా ప్రభుత్వం భూ నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేదంటే భారీ ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

## ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణాను

# అరికట్టాలి

### ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ సహించేది లేదు

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి




**నల్లగొండ బ్యూరో, జూన్ 25,(జనం సాక్షి) :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితులలో జరగకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన రెవెన్యూ, పోలీస్,ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఇసుక,ఒండ్రు మట్టి ,మొరం అక్రమ రవాణా, అదేవిధంగా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు,అలాగే ఒండ్రు మట్టి సైతం రవాణా చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని,దీనిని అరికట్టేందుకు జిల్లా,డివిజన్, మండల స్థాయిలోని బృందాలు ఏర్పాటు చేస్తామని,ఈ బృందాలు పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక అందాల్సిన అవసరం ఉందని,మండల స్థాయి బృందాలు,గ్రామస్థాయి బృందాలు బాగా పనిచేసినట్లయితే ఇసుక ఆక్రమ రవాణాను అరికట్టవచ్చని అన్నారు. ఇందుకుగాను డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డిఎస్పి,డివిజనల్ పంచాయతీ అధికారి,ఇరిగేషన్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ ఉన్నచోట మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని,అదేవిధంగా మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్,ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఈ బృందంలో ఉంటారని తెలిపారు.జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ,అడిషనల్ ఎస్పీలు,అడిషనల్ కలెక్టర్లతో కమిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా నుండి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ బృందాలపై ఉందని కలెక్టర్ అన్నారు.అనుమతించిన ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు జరిగే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని,ప్రభుత్వం జిల్లాస్థాయిలో చిన్నచిన్న వాగులు ,పెద్ద వాగులలో,అలాగే గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే ట్రాక్టర్లలో ఇసుక తరలించేందుకు మాత్రమే అనుమతిస్తుందని,టిప్పర్లలో ఎలాంటి పరిస్థితుల్లో అనుమతించదని,

మిగతా 4లో..

## నగదును రెట్టింపు చేస్తామని మోసం చేయుచున్న ముఠా అరెస్ట్

### 24 గంటలలో నిందితులను ఛేదించి పట్టుకున్న నల్లగొండ జిల్లా పోలీసులు

### జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండక్రైమ్,జూన్ 25(జనంసాక్షి)** నల్లగొండ జిల్లా మరియు మండలం లోని చందనపల్లి గ్రామంలో ఒరిజినల్ 500 రూపాయల కరెన్సీ నోటు లను పైన ఒకటి, కింద ఒకటి పెట్టి మధ్యలో తెల్ల కాగితాలను పెట్టి, బాదితులను మోసం చేసి అక్కడి నుండి అసలు కరెన్సీ తో పారిపోవడం. నల్గొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ శ్రీరామోజు రామాచారి వద్ద నుండి 33 లక్షల రూపాయలను నగదును రెట్టింపు చేస్తాం అని చెప్పి, మోసం చేసి అసలు నగదుతో పారిపోగ, జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ డీఎస్పీ కే.శివరాం రెడ్డి పర్యవేక్షణ లో నల్గొండ టూ టౌన్ సర్కిల్ సీఐ బి.డానియెల్ కుమార్ ఆధ్వర్యం లో నల్గొండ-రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ జె. శివ కుమార్ మరియు కానిస్టేబుల్ తిరుమలేష్, కానిస్టేబుల్ లు జానకి రాములు నేరానికి పాల్పడిన ముగ్గురిలో ఇద్దరినీ అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.24 లక్షల రూపాయలు స్వాధీనము చేసుకున్నారు. మూడవ వ్యక్తి పరారీలో ఉన్నాడు. స్వాదీనం సొత్తు 24 లక్షల నగదు,3 సెల్ ఫోన్ లు,నోట్లను తయారుచేస్తానని మోసం చేయుటకు ఉపయోగించిన రంగు కలర్ సీసాలు మరియు ఇతర సామగ్రి,

మిగతా 3లో..

## సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణంకు స్థల పరిశీలన



చిలుకూరు,జూన్ 25(జనంసాక్షి): ప్రతి నియోజకవర్గంకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు సంబంధించి కావాల్సిన స్థల పరిశీలనలో భాగంగా మంగళవారం చిలుకూరు మండల పరిధిలోని సీతారామపురం గుట్టలలో గల ప్రభుత్వ భూమిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గుట్టలలో స్థలమునకు సంబంధించి రికార్డును పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం సుమారు 20 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. స్కూల్ నిర్మాణంకు గుట్టలలో భూమి అనుకూలంగా ఉంటుందా అని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకే సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గురుకులాలు ఏర్పాటు చేసి పేద బిడ్డలకు నాణ్యమైన విద్యా వసతి సౌకర్యం కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ సూర్యనారాయణ, తహశీల్దార్ ధ్రువకుమార్, ఆర్.ఐ సీతారామచందర్ రావు, సర్వేయర్లు కనకారావు, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, తదితరులు, పాల్గొన్నారు.

## కూరగాయల అంగడి సరికొత్త సందడి



చంద్రుగొండ జూన్ 25(జనంసాక్షి ): ఎప్పుడు బోసిపోయి కనిపించే మండల కేంద్రం లోని రావిచెట్టు సెంటర్ ప్రస్తుతం జనాల రద్దీతో నిత్యం కలకలా డుతుంది. ఇటీవల కొత్తగా ఏర్పడిన మాంసం దుకాణాలకు తోడు కొంతమంది రైతులు తాము పండించే ఆకు కూరలు,కూరగాయలతో పాటుగా మరి కొన్ని కూరగాయలను మార్కెట్ నుండి తెచ్చుకొని అమ్ముకుంటు జీవనోపాధి పొందుతున్నారు. దింతో రావిచెట్టు సెంటర్ వారానికి ఒకసారి ఏర్పాటయ్యే సంత వాతావరణాన్ని నిత్యం తలపిస్తుంది. ఇక ఆదివారం వచ్చిందంటే ఉదయాన్నే మాంసం ప్రియులు తమకిష్టమైన కోడి, మేక, మాంసాలను కొనేందుకు ఇక్కడికి వస్తుంటారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రకరకాల చేపలను రుచి చూసేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఒకప్పుడు ఇక్కడి ఖాళీ స్థలంలో అప్పటి పంచాయతీ పాలకులు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునేందుకు వీలుగా రైతు బజార్ కోసం గదుల నిర్మాణం జరిగిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అది కాస్త కార్యరూపం దాల్చాక పోవడంతో ప్రస్తుతం ఆ లోటు అనూహ్యంగా ఏర్పాటైన అంగడి ద్వారా తీరుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండిస్తున్న నిత్యవసర పంటలను స్వయంగా అమ్ముకునే అవకాశం ఏర్పడిందని సంతోషిస్తున్నారు. ఇక వీరికి తోడు అడవి ప్రాంతాలకే అంకితమైన గుత్తి కోయ మహిళలు సైతం అటవీ ప్రాంతంలో దొరికే చింత చెట్ల నుండి సేకరించిన చింతచిగురును అమ్ముకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. పాలకులు ఈ ప్రాంతంపై దృష్టి సారించి వ్యాపారులను ప్రోత్సహిస్తే చక్కటి వ్యాపార కేంద్రంగా మారే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్త మవుతున్నాయి. అనుకోకుండా ఏర్పడిన చిరు వ్యాపారుల సందడి అందరిని ఆకర్షిస్తుంది.

## మూడేళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి..

**- సారపాక సెంటర్లో ఐద్వా మహిళా సంఘం..**

**- వ్యవసాయ కార్మిక సంఘం దిశ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో..**



బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి): భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీ నగర్ లో మూడేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం ఘటన పై నిందితుడిని కఠినంగా శిక్షించాలని సారపాక సెంటర్లో ఐద్వా మహిళా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం దిశ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ చిన్నారిపై అత్యాచారం చేసిన జార?ండ్ కు చెందిన కుందల్ కు జీవితాంతం బయటికి రాని విధంగా అధికారులు కేసులు పెట్టాలన్నారు. చిన్నారిపై జరిగిన సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు లీలావతి స్థానిక మండల కార్యదర్శి పాపినేని సరోజని, వ్యకస మండల అధ్యక్షులు ఎస్.కె అబీదా, జ్యోతి, రాధ, కౌవులూరి నాగమణి, మరియమ్మ, దిశ ఎం అన్నపూర్ణ, యు అనిత, సుజాత, ఏ శారద, వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..



ఖమ్మం రూరల్, జూన్ 25 (జనం సాక్షి ) ఈ నెల 29,30 తేదీలలో ఖమ్మం నగరంలోని మంచికంటి హాల్లో ఖమ్మం రూరల్ మండల స్థాయి సీపీఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ కోరారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన సన్నాహాక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు,పార్టీ సభ్యులకు సైద్ధాంతిక అవగాహన కోసం రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ,కార్యాలయ కార్యదర్శి గోగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు ఇవ్వాలి..

**- నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు..**

**- వ్యవసాయ అధికారి బాబురావు..**



పినపాక, జూన్ 25(జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో గల సీతంపేట ,బయ్యారం పినపాక గ్రామాలలో గల ఎరువుల దుకాణాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వి. బాబురావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం సూచించిన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు మాత్రమే రైతులకు అమ్మాలని రైతులు కొనుగోలు చేసినటువంటి ప్రతి వస్తువుకు బిల్లులు ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఏవో వెంకటేశ్వర్లు, కరకగూడెం మండల ఏవో చటర్జీ, అశ్వాపురం మండల ఏవో సాయి శాతన్, పినపాక మండలం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా

**పడి 16 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు**

**క్షతగ్రాతులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**

**పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**మెరుగైన వైద్యసేవలు అందించాలి**



కొత్తగూడెం, జూన్ 25(జనం సాక్షి ): లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి 16 మంది కూలీలకు గాయాలయ్యాయి, వీరిలో బొర్రా వీరబాబు, కోరం పార్వతి, చింత సుజాత, మూలకం ఉమ అనే నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీదేవిపల్లి మండలం చింతపెంటిగూడెం గిరిజన గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మైలారం గ్రామపరిధిలోని పొలాల్లో కూలిపనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని క్షతగ్రాత్రులను పరామర్శించారు, ఘటనపై ద్రిగ్భాంతి వ్యవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని, ప్రాణాపాయం సంభవించకపోవడం ఒకింత మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స అవసరమున్న క్షతగ్రాత్రులను ఇతర ఆస్పత్రికి రెఫర్ చేయాలను సూచించారు, ప్రభుత్వం నుంచి బాధితులకు పరిహారం అందించాలని కోరారు. క్షతగ్రాత్రులను పరామర్శించినవారిలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు భూక్య దస్రు, దీటి లక్ష్మీపతి, కోడి లింగయ్య తదితరులు వున్నారు.

## మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సుధాకర్ పివిసి అధినేత స్వర్గీయ మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మారుతి విద్యానికేతన్, సుధా బ్యాంకులో మీలా సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా మీలా సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీలా సత్యనారాయణ మహోన్నత వ్యక్తి అని అన్నారు. రాజకీయ వేత్తగా, వ్యాపారవేత్తగా మచ్చలేని నాయకుడిగా వెలుగొందారని తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడిగా, ఉపాధ్యాయుడిగా, వ్యాపారవేత్తగా, సామాజికవేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సూర్యాపేటను సుధాకర్ పివిసి ద్వారా దేశవ్యాప్తంగా పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలను స్థాపించి ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పించారని కొనియాడారు. సుధా బ్యాంక్ స్థాపించి ఎంతోమంది పేదలకు రుణాలు అందించి వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, సుధాకర్ పివిసి అధినేతలు మీలా మహదేవ్, మీలా జయదేవ్, మీలా వాసుదేవ్, సుధా బ్యాంక్ డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్ బోనగిరి భాస్కర్, శంకర్ లాల్, శ్రవణ కుమార్, రాచర్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర, కిషన్ నాయక్..



దేవరకొండ జనం సాక్షి జూన్ 25 మృదుస్వభావి, స్నేహశీలి,నిగర్వి,నిరాడంబరలు, నిష్కలంక హృదయులు ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్‌సేవారత్న నేషనల్ అవార్డు 2024 అందుకున్నారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ (BSA) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా అవార్డు అందుకున్నాను. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టీ., బి.సి. &మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ దేశంలోనీ 27 రాష్ట్రాలలో, ప్రపంచంలో నీ 8దేశాలలో పనిచేస్తూ ఉన్నదని,అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు మరియు స్వచ్ఛందంగా సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణ లోని 33 జిల్లాల నుండి సుమారుగా 200 మంది డెలిగేట్స్ ఈ కన్ఫరెన్స్ కి హాజరు అయ్యారని తెలిపారు. అవార్డు అందజేసిన వారితో పాటుగా బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ,దరువు ఎల్లన్న ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. యం. గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు తుదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు నగర కమిటీ ఎన్నిక

రఘునాథ పాలెం, జూన్ 25 ( జనం సాక్షి) మాల మహానాడు ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులైన ప్రముఖ అడ్వకేట్ పల్ల రాజశేఖర్ మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్‌ల అధ్యక్షతలో మాల మహానాడు నగర నిర్మాణ కమిటీని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు సమావేశ ఏర్పాటు చేసి ఖమ్మం నగర కమిటీ వేశారు. అధ్యక్షుడిగా తురక నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా కొప్పుల లక్ష్మీ నరసింహరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ప్రచార కార్యదర్శిగా దారా రాము ట్రెజరర్ నామ యేసు రత్నం ఉపాధ్యక్షురాలుగా జక్కం స్వాతి బండ్ల జ్యోతి తలారి రాధాకృష్ణలతో పాటు మొత్తం ఎనిమిది మందిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకోనున్నారు కార్యదర్శులుగా కొప్పుల రాము కందుల చిన్నప్పలతోపాటు ఎనిమిది మందిని సహాయ కార్యదర్శిలుగా ఎన్ను కోన్నారు ఈ సమావేశానికి 10 డివిజన్లో నుండి దాదాపు 60 మంది హాజరైనారు మాల మహానాడు నగర కమిటీ 21 మందితో నగర నిర్మాణ కమిటీ వేశారు అనంతరం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సేవ రత్న అవార్డు గ్రహీత మోటపోతుల బాబురావు పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజులతో పాటు జిల్లా కోశాధికారి ఎజ్జు ఎలియా వర్కింగ్ ప్రెసిడెంట్ కామా ప్రభాకర్ దామల్ల వెంకటేశ్వర్లు ఎర్ర గంగాధర్ జిల్లా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు కోరివి భాస్కర్ కొప్పుల రామారావు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ చింతమాల సుందర్రావు రాములు మెట్టు నాగేశ్వర రావు కరాటేవేణు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత) పై అవగాహనా ర్యాలీ

### - సిడిపిఓ ప్రమీలా రాణి ఆధ్వర్యంలో...










బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ఐసిడిఎస్. సిడిపిఓ ప్రమీల రాణి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనిమియా (రక్తహీనత) పై అవగాహనా ర్యాలీని స్థానిక మండలం సారపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రమీల రాణి మాట్లాడుతూ రానున్న వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత) పై అవగాహన ప్రజలకు కల్పించాలని అవగాహనా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజేశ్వరి, సుశీల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యసిబ్బంది ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

## నగదును రెట్టింపు చేస్తామని మోసం చేయుచున్న ముఠా అరెస్ట్

తెల్లని కాగితాలు కలిగిన నోట్ల కట్ట (నేరస్థులు నేరస్థలంలో వదిలి వెళ్ళినవి),బీహార్ రాష్ట్రానికి చెందిన రామ్ నరేష్ యాదవ్ గతంలో నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో తాపీ మేస్త్రి గా పని చేసినాడు. ఆ సమయంలో చందనపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ అయిన రామోజు రామాచారి ఇల్లును కట్టడం జరిగింది. రామ్ నరేష్ యాదవ్ బీహార్ రాష్ట్రానికి చెందిన అతని స్నేహితుడు షేక్ సిరాజ్ తో కలిసి చందనపల్లి గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ రామోజు రామాచారి ఇంటికి వెళ్లి వారి దగ్గర డబ్బులను రెట్టింపు చేసే లిక్విడ్ ఉన్నదని మీ దగ్గర ఏమైనా డబ్బులు ఉన్నచో వాటిని రెట్టింపు చేసి ఇస్తామని ఆశ చూపించి నమ్మించగా, వారి మాటలను నమ్మిన రామోజు రామాచారి అతని బావమరిది బై రోజు అమరేంద్ర చారి లు ఇద్దరూ రామాచారి వాళ్ళ ఇంట్లో మొదటి ఫ్లోర్ కి తీసుకెళ్లి, రామాచారి భూమిని కొనుగోలు చేయడానికి తెచ్చిన 33 లక్షల రూపాయల నగదును వారికి చూపించగా, వారి వెంట తెచ్చుకున్న లిక్విడ్ ని ఒక బకెట్లో పోసి 50 వేల రూపాయల కట్టలను ఆరింటిని అనగా మూడు లక్షల రూపాయలను ఒకసారి లిక్విడ్ లో ముంచి బయటకు తీసి, వాటికి వారి వద్ద ఉన్న తెలుపు మరియు బ్రౌన్ కలర్ ప్లాస్టర్లు వేసి ఒక బండల్ గా చేసినారు. అలా మరొక మూడు లక్షల రూపాయలను లిక్విడ్ లో ముంచి వాటికి కూడా ప్లాస్టర్లు వేసి బండెలుగా చేసినారు. అనంతరం అలా మూడు లక్షల రూపాయల ఒక కట్ట చొప్పున మొత్తం 33 లక్షల రూపాయలను11 కట్టలు కట్టి, అట్టి కట్టలలో మూడు కట్టలను ఒక పెద్ద బండెలుగా తయారుచేసి, అలా 3 బండెలు లు చేసి వారు తెచ్చిన లిక్విడ్ లో ముంచినారు. ఒక గంట తర్వాత వాటిని స్టవ్ పై వేడిచేసి ఒక రోజు తర్వాత ఓపెన్ చేస్తే అట్టి డబ్బులు రెట్టింపు అవుతాయని చెప్పి వాటికి హైదరాబాద్ కు వెళ్లి లేబుల్స్ కొనుక్కొస్తామని చెప్పినారు. అంతలో రామాచారి బావమరిది అమరేంద్ర చారి తన ఇంటికి వెళ్ళగా, పేషెంట్ వచ్చినాడని రామాచారి మొదటి ఫ్లోర్ నుండి కిందికి దిగినాడు. ఆ సమయంలో నేరస్తులు ఇద్దరు అప్పటికే వారి వెంట బ్యాగులో ఒక కట్టకి పైన ఒకటి కింద ఒకటి ఒరిజినల్ 500 రూపాయల నోట్లు పెట్టి మధ్యలో తెల్లటి కాగితాలను పెట్టి ప్యాక్ చేసి ఉంచిన డబ్బు కట్టలను నిజమైన కట్టల స్థానంలో ఉంచి వాటిని నేరస్తుల బ్యాగుల లో పెట్టుకొని హైదరాబాద్ కు వెళ్లి లేబుల్స్ తీసుకుని ఉదయం వస్తామని చెప్పి వెళ్ళిపోయినారు. పై విషయంలో కేసు నమోదు చేసుకొని నల్గొండ ఎస్పి ఉత్తర్వుల మేరకు, నల్గొండ రూరల్ ఎస్ఐ శివ కుమార్, కానిస్టేబుల్స్ తిరుమలేష్, జానకి రాములు మరియు హెూం గార్డ్ సలీం లు టీమ్ గా ఏర్పడి నేరస్తుల ఆచూకీ గురుంచి వెతుకుతుండగా, నల్గొండ రైల్వే స్టేషన్ లో బిహార్ పారిపోవుటకు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను ఆపి, వారి వద్ద ఉన్న బ్యాగ్ ను చెక్ చేయగా, డబ్బుల కట్టలు కనిపించినవి. వెంటనే వారి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని, విచారించి వారి వద్ద ఉన్న 24 లక్షల నగదు స్వాధీనం చేసుకోనైనది. ఇట్టి కేసులో ఉన్న మూడవ వ్యక్తి అయిన షేక్ ఆఫ్తాబ్ 9 లక్షల నగదుతో పరారీలో ఉన్నాడు. త్వరలోనే అతనిని పట్టుబడి చేస్తాము. ఇట్టి కేసును నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ టు టౌన్ సర్కల్ ఇన్స్పెక్టర్ డానియల్ కుమార్ ఆద్వర్యంలో నల్గొండ రూరల్ ఎస్ఐ శివ కుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్, జానకి రాములు, హెూం గార్డ్ సలీం చాకచక్యంగా వ్యవహరించి నేరస్తులని పట్టుబడి చేసినారు అని, నల్గొండ ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందించినారు.



## పరామర్శ

దేవరకొండ జనం సాక్షి జూన్ 25

దేవరకొండ పట్టణానికి చెందిన కుకుడాల శివాజీ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం ఇటీవల మరణించిన శివాజీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా శివాజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం మండల అద్యక్షులు రమావత్ తలిసిరాం, పగిడిమర్రి నాగరాజు, జామీర్,తదితరులు ఉన్నారు.




## ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి

నదులు వద్ద ఇసుక తవ్వకానికి రాష్ట్ర స్థాయిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లా స్థాయిలో "మన ఇసుక వాహనం"ద్వారా అనుమతి తీసుకుని ఇసుకను పొందవచ్చని,ఇసుక అవసరమయ్యేవారు"మన ఇసుక వాహనం"ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎక్కడైనా ఇసుక ఉందంటే అక్కడ మన ఇసుక వాహనం ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని,ప్రభుత్వ ఇసుక రీచులు ఉన్నచోట అక్రమ రవాణా అరికట్టేందుకు సీసీ కెమెరాలుతో పాటు, ఇసుక వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారుప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక దొరకాలన్నదే తమ తాపత్రయం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా డివిజన్ల వారిగా, మండలాల వారిగా ఇసుక అక్రమ రవాణాకు అవకాశాలు ఉన్నచోట తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు,తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఇసుక ,వంద్రు మట్టి అనేవి అభివృద్ధికి చాలా ముఖ్యమైనవని,వీటిని అక్రమ రవాణా చేస్తే అభివృద్ధి ఆగిపోతుందని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన వారు మాత్రమే వీటిని తీసుకోవాల్సి ఉంటుందని, అలా కాదని ఎవరైనా అక్రమంగా వీటిని తరించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకి పంపించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరు చట్ట పరంగా మాత్రమే ఇసుక , ఒండ్రు మట్టి వంటివి పొందాలని అన్నారు.ఇసుక అక్రమ రవాణా,ఒండ్రు మట్టి అక్రమ రవాణాలపై పోలీసు అధికారులు పూర్తి కఠినంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ ఇసుక నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండల,డివిజన్ కేంద్రాలలో పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎలాంటి పరిస్థితులలో అక్రమ రవాణా జరగకుండా రెవెన్యూ,ఇతర యంత్రంగాలకు సహకరించాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నల్గొండ జిల్లా కేంద్రం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డివోలు,తహసిల్దారులు, తదితరులు హాజరయ్యారు.

## అనుమతుల్లేని ఎస్పిఆర్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలి




నల్గొండటౌన్, జూన్ 25 (జనంసాక్షి): బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎలాంటి అనుమతులు లేకుండా నల్గొండ జిల్లా కేంద్రంలో దేవరకొండ రోడ్ లో ఎస్.పి.ఆర్ హైస్కూల్ పేరుమీద పాఠశాలను చలాయిస్తున్నారు దీనికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు ప్రభుత్వ నిబంధన లకు వ్యతిరేకంగా నడిపిస్తున్న పాఠశాల యజమానియం పైన చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని విద్యాశాఖ అధికారిని కోరు తున్నాము, తన ఇష్టానుసారంగా ప్రవేట్ పాఠశాలలను నెలకొల్పి పేద విద్యార్థుల నుండి లక్షల రూపాయలను దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాము. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చాలాఇస్తున్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ చరువచూపి ఇలాంటివి ఎక్కడున్నా తక్షణమే సీజ్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బీసీ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి ,విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్,సహదేవ్, ప్రమోద్, మహేష్ ,పృధ్వి,సాయి,రామ్ చరణ్ ,మల్లికార్జున్ ,హరికృష్ణ ,తరుణ్, రవి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓ నారీమణి బస్సు ఎక్కు- గిఫ్ట్ పట్టు






దేవరకొండ జనంసాక్షి జూన్ 25

దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయ నున్నట్లు అసిస్టెంట్ మేనేజర్ సైదులు మంగళ వారం తెలిపారు. దేవరకొండ నుంచి హైదరా బాద్- మాచర్ల రూట్లో నడిచే 4 డీలక్స్ బస్సుల్లో గిఫ్ట్ బాక్స్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత టికెట్ వెనకాల పేరు,ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్ లో వేయాలని కోరారు. 15 రోజులకు ఒకసారి డ్రా తీసి ముగ్గురు ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దేవరకొండలోని విశ్వేశ్వర క్లాత్ షోరూం వారి సహకారంతో బహుమతులను అందిస్తామని పేర్కొన్నారు. మహిళా ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సేవారత్న నేషనల్ అవార్డును అందుకున్న ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము



కొండమల్లేపల్లి జూన్ 25 జనం సాక్షి : కొండ మల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు ఏరుకొండ రాము సోమవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సేవారత్న నేషనల్ అవార్డును అందకున్నారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సి ఎస్టి బిసి మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి దేశంలోని 27 రాష్ట్రాలలో ప్రపంచంలోని 8 దేశాలలో పనిచేస్తూ ఉందని అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమ కారులకు సంఘసేవకులకు కవులకు రచయిత లకు స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో చెడుని నివారించే వారికి ప్రజలకు ఉత్తమ సేవలు అందించే వారికి యువతను దేశ భవిష్యత్తు వైపుకు సహకరించే వారికి ఈ అవార్డును అందజేస్తున్నట్లు వారు తెలిపారు తెలంగాణలోని 31 జిల్లాల నుండి సుమారుగా 200 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరయ్యారని తెలిపారు అనంతరం జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత ఏరుకొండ రాము మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా జాతీయ అవార్డు తీసుకోవడం చాలా సంతోషం కలిగించిందన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు డప్పు ఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతమ్, రాష్ట్ర కమిటి సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అదనపు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

### సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి

రామన్నపేట, జూన్ 25 (జనంసాక్షి)

మండల కేంద్రంలో అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందించి అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఒకే ఆధార్ కేంద్రం ఉండటంతో నిత్యం వందలాది మంది వచ్చి పడిగాపులు గాయాల్సివస్తుందన్నారు. దూర ప్రాంత గ్రామాల ప్రజలు తమ పనులను మొత్తం వదులుకొని రెండు మూడు రోజులు తిరగాల్సివస్తుందన్నారు. ఆదార్ కార్డును అప్ గ్రేడ్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించటంతో ప్రజలు బారులు కడుతున్నారు. వృద్దులు,వికలాంగులు,గర్భినీలు వేచి చూడలేక అనేక అవస్థలు పడుతున్నారు. గతంలో రెండు ఆదార్ కేంద్రాలు ఉండగా ఒక కేంద్రం మూసివేసారన్నారు వెంటనే అదనపు ఆదార్ కేంద్రం ఏర్పాటు చేసి ప్రతీ గ్రామంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు వేముల సైదులు,నాయకులు అప్పం సురేందర్,కంకల శేఖర్,కృష్ణ తేజ,తాళ్ళపల్లి హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి : నారాయణరెడ్డి

చింతలపాలెం (జనంసాక్షి)

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం(సిపిఐ కార్యాలయంలో)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మల్లారెడ్డిగూడెం ప్రాంత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి ఆరోవ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న వీరారెడ్డి విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ, వీరారెడ్డి చింతలపాలెం మండల కేంద్రంలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచడం,దళితులకు ఇంటి స్థలాలు అందించడం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం,నిత్యం ప్రజల కోసం పాటుపడ్డ వ్యక్తి అని అన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ప్రస్తుతం ఉన్న యువత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గళాలుగా కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి,సారెడ్డి పాపిరెడ్డి,అమీర్ సాబ్,ఉపతల కోటమ్మ, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తలూరి వీరబాబు,అబ్దుల్ భాష,గోనే అంకయ్య, జియాలుద్దీన్,భీమిశెట్టి పద్మ, సత్యనారాయణ, తాళ్ళూరి సత్యం, సురేందర్ ,రామయ్య,చింతల కృష్ణ,కోటిరెడ్డి, ధనంజిరెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్దశి





నేరేడుచర్ల (జనంసాక్షి ):
నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మకమైన సోమప్ప దేవాలయంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్దశిని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలోని గణపతి విగ్రహాన్ని శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. గణపతికి. సోమేశ్వర్ డి ని ప్రత్యేక పంచ అమృత అభిషేకం అష్టోత్తర శతనామ పూజ గరికతో చేసి స్వామివారికి ఎర్రటి వస్త్రాల్లో ముడుపు కట్టారు. ఈ ముడుపును మరుసటి రోజు స్వామివారికి నివేదన చేస్తామని ఇలా చేసినట్లయితే మనసులో ఉన్నటువంటి కోరికలు నెరవేరుతాయని ఇలా మూడు వారాలు ఐదు వారాలు 11 వారాలు పాటించడం శుభప్రదమని శ్రీనివాస శాస్త్రి తెలిపారు. ఈ విధంగా ఆలయంలో ప్రతి సంకటహర చతుర్దశికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు,ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య డైరెక్టర్లు సోమయ్య సైదులు బాలామణి నాగు తదితరులు పాల్గొన్నారు.

# 26 న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**మున్సిపల్ లో పని చేసే ఎన్ ఎం ఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం డైలీ వెజ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి**



నల్గొండటౌన్, జూన్ 25(జనంసాక్షి)
రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్, మున్సి పాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జూన్ 26న జరుగు కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మునిసిపల్ కార్మికుల హాజరు పాయింట్ దగ్గర ధర్నా జయ ప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలనిగతంలో ఉమ్మడి రాష్ట్రంలో అలా చేయడం వల్ల కార్మికులకు నష్టం జరిగిన విషయం గుర్తుకు చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించబోయే 2వ పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60 %డ% 63 లో సూచించిన విధంగా మున్సిపల్ లో వివిధ విభాగాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు కొనసాగించాలని, మునిసిపల్ లో పని చేస్తూ చనిపోయిన కార్మికులకు దహన (మట్టి)ఖర్చులు 30వేల రూపాయాలు ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయడంలో స్థానిక, కమిషనర్లు,చైర్మన్ లు,మేయర్లు పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే 26 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మునిసిపల్ ఉద్యోగ కార్మికుల ధర్నా లో జిల్లాలోని అన్ని మునిసిపాలిటీ ల నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కార్యదర్శి పెరిక కృష్ణ, తీగల ఎల్లమ్మ, దాసరి జానమ్మ, కిరణ్మయి, దేవరకొండ నరసింహ, దాసరి అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు బ్రహ్మోత్సవాలు





హుజూర్ నగర్, జూన్ 25 (జనంసాక్షి): హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగింది. మంగళ వారం ఉదయం స్వామివారు యాగశాలలో ప్రవేశం, గరుడ హెూమం, పూర్ణాహుతి, ప్రజారోహణం, బలి ప్రసాదం, అనంతరం సంతానర్థులకు గరుడ ప్రసాదం నివేదన సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం మొదలగు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ధర్నాని జయప్రదం చేయండి

**– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను**



హుజూర్ నగర్, జూన్ 25 (జనంసాక్షి):
గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు కొరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు జరుగు ధర్నాలో జిల్లాల్లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శీను పిలుపు ఇచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వము గ్రామ పంచాయతీ కార్మికులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ ప్రభుత్వాన్ని కి వ్యతిరేకంగా పని చేసిన గ్రామ పంచాయతీ కార్మికులను ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము కూడ అదే పద్ధతుల్లో నెల నెలా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని దీంతో యాడాది కాలంగా వేతనాలు అందక పూట గడవక కార్మికులు పస్తులతో పని చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు తమ కాలం ముగిస్తుందని వచ్చిన వేతన బిల్లులు కూడా డ్రా చేసుకొని కార్మికుల కడుపు కొట్టారని అయన విమర్శించారు. వేతనాలు అందడం లేదని ఏ ఒక్క రోజు పని మానేసిన గ్రామ సీమలు కంపు తో నిండుతాయని దీంతో ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. తక్కువ వేతనంతో ఎక్కువగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, లెకుంటే దీర్ఘ కాలిక నిరవధిక సమ్మెకు కూడ వెళ్లేందుకు సిద్ధ పడతారని హెచ్చరించారు. అలాగే మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్ గా వేతనాలు పెంచాలని, నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్, సీఐటీయూ జిపి మండల అధ్యక్షులు. అస్సాన్ మియా , వీరారెడ్డి, రంగారెడ్డి, నాగేశ్వరరావు కస్తాల .నాగరాజు, కాటయ్య, నాగరాజు, రత్నం, కొండలు, షేక్ గౌసు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గా రవీందర్ నాయక్ వరుసగా మూడో సారి ఎన్నిక



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్ గా జిల్లా లోని మేళ్లచెర్వు మండలం హేమ్లా తండాకు చెందిన ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రలో జరిగిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి ఉన్నతికి, జాతి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇది సంఘం పట్ల, జాతి పట్ల చూపిన విధేయతకు దక్కిన గౌరవమని అన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా మూడో సారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంఘం పట్ల రవీందర్ నాయక్ కు ఉన్న అంకిత భావానికి నిదర్శనమని పలువురు నాయకులు కొనియాడారు.

## అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి
## ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి




కొండమల్లేపల్లి జూన్ 25 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధుల అయిదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజా ప్రతినిధులకు అధికారాలు లేనందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పెషల్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామాలలోని స్పెషల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొండమల్లేపల్లి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు వర్షా కాలం కాబట్టి మండలంలో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు స్పెషల్ అధికారులు గ్రామాలలో మౌలిక సమస్యలు తలెత్తకుండా గ్రామాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా వైద్యాధికారులు అన్ని గ్రామాలలో పర్యటించాలన్నారు మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని మండల కేంద్రంలో నకిలీ విత్తనాల సమస్యలు తలెత్_కుండా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ ఎంపిడిఓ రాంరెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, ముహమ్మద్ ఆమిర్,వివిధ శాఖల ఏఈలు, స్పెషల్ అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పీ.మహేష్**



ఖమ్మం, (జనంసాక్షి):
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న విద్యారంగం మీద దృష్టి పెట్టక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు కులానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఇది సరైన కాదని అన్ని కులాలకు కలిపి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కామన్ విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వేరువేరు కులాలకు పాఠశాలలను సపరేట్గా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సమానత్వ భావన రాదన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం ఏర్పరిచిన గురుకులాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేక కూనరీలు తున్నా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్, వాచ్మెన్స్ లేరన్నారు. టీచర్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫిజియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, పాలేరు జేఎన్టీయూ కాలేజీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్ సాగర్ రామకృష్ణ శ్రీకాంత్ సంపత్ కిరణ్ ఉమేష్ గోపి భాను తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా 28న ధర్నా

**- నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, (జనంసాక్షి):
కేంద్రంలోని బీ జే పీ ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాల్లో భారత్ దేశాన్ని పూర్తి స్థాయిలో దివాళా తీసే విధంగా ముమ్మరంగా మోడీ ప్రయత్నం చేస్తున్నట్లు సీ పీ ఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో నార్త్ రాష్ట్రాల్లో జనం ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని, కేవలం సౌత్ రాష్ట్రాల్లో వచ్చిన ఓటింగ్ తో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశారని, ప్రజలు ఇచ్చిన తీర్పు ను దృష్టిలో ఉంచుకుని సరియైన పరిపాలన చేయకపోతే తగిన బుద్ధి చెప్పడానికి ఈసారి రెడీగా వున్నారని పేర్కొన్నారు. మందిరం, మసీదు, చర్చి పేరుతో బీ జే పీ నాటకాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను నాశనం చేసి అదానీ అంబానీ లకు ఇచ్చే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని ఆరోపించారు. తెలంగాణ లో వున్న బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని, చేస్తామని చెబుతూనే, రాష్ట్రంలోని బీ జే పీ, బీ ఆ ర్ ఏ స్ , కాంగ్రెస్ పార్టీలు తనదైన శైలిలో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న ఖమ్మం నగరంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం సాగు చేస్తున్న రైతులకే అందించాలి



కొత్తగూడెం, జూన్ 25(జనంసాక్షి):
రైతు భరోసా పథకంపై రైతులు అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. మంగళవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఐదు రైతు వేదికలలో పాల్గొన్న రైతులతోఆయన మాట్లాడారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక రైతు వేదిక చొప్పున ఐదు రైతు వేదికల్లో లక్ష్మీదేవిపల్లి,కోయగూడెం, ములకలపల్లి, బూర్గంపాడు మరియు చర్ల లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లక్ష్మీదేవి పల్లి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. జిల్లాలో పాల్గొన్న 434 మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా సాగు చేస్తున్న వారికి మాత్రమే లబ్ధి చేకూరాలని, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తింప చేయవద్దని విజ్ఞప్తి చేసి, వ్రాతపూర్వకంగా నివేదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లు రమేష్, రవికుమార్, అరుణ్ బాబు, దీపక్ ఆనంద్, సాయినారాయణ మరియు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు హాజరయ్యారు.

# పనివేళలను పాత పద్ధతిలో కొనసాగించాలి: ఏఐటీయూసీ




కొత్తగూడెం, జూన్ 25(జనంసాక్షి )
సింగరేణి కలరీస్ యాజమాన్యం సంస్థలో పనివేళలను మారుస్తూ సర్క్యులర్ జారీ చేసింది. దానిమీద గుర్తింపు సంఘం మరియు ప్రాతినిధ్య సంఘాల అభిప్రాయ సేకరణకు ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో జియం పర్సొనల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల జి యం లు ఏఐటీయూసీ మరియు ఐయన్ టియుసి నాయకులు పాల్గొన్నారు. జియం పెర్సొనల్ తెలిపిన పనివేళల మీద సమీక్ష జరిగింది. ఈ పని వేలల మార్పు వల్ల ప్రధానకార్యాలయా సిబ్బంది మరియు అధికారులు ఇబ్బంది పడుతున్నారని, ఒంటి గంట కాగానే మరియు సాయంత్రం 5 గంటలు కాగానే సిబ్బంది మరియు అధికారులు తమ టేబుల్స్ ని వదలి వెళ్తున్నారని, ఆరోజు జరగాల్సిన పని కుంటుపడుతూ మరుసటిరోజు కు వాయిదా పడుతుందని, జూనియర్ అధికారులు కూడా వెళ్లిపోవడం వల్ల అధికారులు దూర ప్రాంతాలనుండి వచ్చిన కార్మికులకు సరైన సమాధానం చెప్పలేక పోతున్నారని, సమన్వయంతో సాఫీగా నడుస్తున్న పద్ధతిని ఎందుకు కోరి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమావేశానికి హాజరయిన అధికారులను ప్రశ్నించారు. ఎక్కడో తప్పుజరిగితే అక్కడ సరి చేయకుండా సాఫీగా నడుస్తున్న వ్యవస్థను పాడుచేయవద్దన్నారు. గనుల్లో డిపార్ట్మెంట్ లలో ఫ్రీ మస్టర్లు పడి కంపనికి నష్టం కలిగించే వారిపట్ల చర్యలు తూసుకోవాల్సింది పోయి సంక్రమంగా పనివేళల తర్వాత కూడా ఏమి ఆశించకుండా కంపెనీ పట్ల శ్రద్ధతో పనిచేస్తున్న ప్రధాన కార్యాలయ మరియు హాస్పిటల్ సిబ్బందిని పనివేళల పేరుతొ ఇబ్బందికి గురిచేయవద్దని, సాఫీగా సాగే కార్యాలయ పనుల కు విఘాతం కలగకుండా చూడాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్, కార్పొరేట్ కార్యదర్శి యస్వీ రమణమూర్తి ఈ సమావేశంలో యాజమాన్యాన్ని కోరారు.



## ఏరియా జి.యం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇల్లందు సి.ఐ..

ఇల్లందు, జూన్ 25 (జనంసాక్షి):
ఈ రోజు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను ఇల్లందు పట్టణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ మర్యాదపూర్వంగా వారి కార్యాలయంలో కలిసారు. ఇల్లందు ఏరియా లోని ఉపరితల గనుల వివరాలను జి.యంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆస్తులు పరిరక్షణకు ఎల్లపుడు పోలీసుశాక వారి సహాయ సహకారాలు అందించాలని, అదే విధంగా కార్మిక వాడల్లో దొంగల సంచారం ఉన్నందున పోలీస్ వారు రాత్రి పూట గస్తి ని నిర్వహించాలని, తెలిపారు.ఈ కార్యక్రమం లో యస్ఓ టూ జి.యం మల్లారపు మల్లయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, యస్.ఐ సందీప్, ప్రాతినిధ్య సంఘం ఉప అధ్యక్షులు జె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనారు.

## నూతన ఫైర్ ఆఫీసర్ గా సుబ్బరామ్ రెడ్డి బాధ్యత స్వీకరణ



హుజూర్ నగర్, జూన్ 25 (జనంసాక్షి):
హుజూర్ నగర్ నూతన ఫైర్ ఆఫీసర్ గా పశ్య సుబ్బరామ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గరిడేపల్లి మండలం అప్పన్న పేటకు చెందిన సత్యనారాయణరెడ్డి నిర్మల దంపతుల పెద్ద కుమారుడు 2023 లో విడుదల అయిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలి తాలలో ఫైర్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యా రు. ట్రైనింగ్ అనంతరం హుజూర్ నగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సిబ్బంది సహకారంతో తన బా ధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలి యచేసారు. వీరి ఎంపిక పట్ల గ్రామ ప్రజల ు, బంధు మిత్రులు, స్నేహితులు అభినం దనలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది యం.శ్రీనివాసరావు, ఏ.రవి బాబు, ఎస్.సురేందర్ రెడ్డి, డి.ప్రకాష్, పి.శ్రీను, సైదులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ ను నియమించాలి

**- ముందస్తు గ్రాంట్ మంజూరు చేయాలి**

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**

**- ప్రభుత్వాన్ని డిమాండ్**



**ఆళ్లపల్లి జూన్ 25 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని ,టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు తెలిపిన ప్రకటనలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 14 రోజులు కావస్తున్న పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ లేక ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయ నియమాక ప్రక్రియ వేగవంతం చేయాలని, నియామకాలు పూర్తయ్యే దాకా విద్యా వాలంటీర్లు నియమించాలని ,మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ గౌరవేతనాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లును తక్షణమే చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాని అభ్యసిస్తున్న బాల, బాలికలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ముందుగానే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజును అరికట్టాలి..

**టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి జగన్ నాయక్**

దేవరకొండ జనం సాక్షి జూన్ 25:
అధిక ఫీజు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలనీ టీఎన్ఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ జర్పుల జగన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో తమ ఇష్టనుసారంగా ఫీజు వసూళ్లు చేస్తూ టై,బెల్ట్,డైరీ, పాఠ్యపుస్తకాలు,బట్టల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని, అలాంటి ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు జామల్ పూర్ వంశి,వినయ్,రమేష్ గౌడ్,సాయి కుమార్, జబ్బార్ లాల్, మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ మూడోసారి ప్రధాని అవడం సంచలనం..

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

### బిజెపి నాయకులు తాండ్ర వినోద రావు..




మధిర ఆర్సి, జూన్25.(జనంసాక్షి)
గెలిచినా, గెలవకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ద్వారా నెరవేర్చేందుకు కృషి చేస్తాం అని ఖమ్మం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తాండ్ర వినోద రావు అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బిజెపి పార్టీనే అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 సీట్లు గెలుచుకొని రికార్డు సృష్టించింది అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి జెండా పాతటం ఖాయం అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా రాబోయే కాలంలో బిజెపి పార్టీ గణనయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి లో బిజెపి ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి పోటీకి సిద్ధం గా ఉన్నట్లు ఆయన తెలిపారు. కేంద్రం దృష్టికి జిల్లా నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్తాం అని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు.భవిష్యత్తు కాలంలో ఖమ్మం జిల్లా పై దృష్టి పెట్టి జిల్లాలో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకో టానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారుమధిరలో పలు ట్రైలను ఆపేందుకు కేంద్ర మంత్రులతో మాట్లాడి హాల్టింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు సాంబశివరావు, విజయరాజు లతోపాటు వివిధ స్థాయిలో ఉన్న బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వెంకట నాగ సాయి పట్ల హర్షం వ్యక్తం..

### - ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మడలం మోరంపల్లి బంజర గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పొందు చిట్టిబాబు కుమారుడు వెంకట సాయి ఇటీవల జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) లో అదే గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి పొందు వెంకట నాగసాయి అర్హత పొందడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. 9వ తరగతి నుండి ఇంటర్ పూర్తి చేసుకునే వరకు సంవత్సరానికి 12000 చొప్పున వరుసగా నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయలు స్కాలర్ షిప్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అందుతుందని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ పొందాలంటే ప్రతి విద్యార్థి ఎయిటెడ్, స్థానిక సంస్థ పాఠశాలలో ఏడోవ తరగతి 55 శాతం, ఎనిమిదవ తరగతి 55 శాతం మార్కులు తగ్గకుండా ఉండి కుటుంబ వార్షిక ఆదాయము సుమారు మూడు లక్షలు రూపాయలు దాటకుండా ఉన్నట్లయితే ఈ స్కాలర్షిప్ కి దరఖాస్తు నిర్వహించుకుని, ప్రకటించిన తేదీన పరీక్షలు రాస్తే, మార్కులను బట్టి సెలెక్ట్ చేస్తారని ఉపాధ్యాయులు తెలియజేశారు.

– ఉపాధ్యాయుల కృషి మరువలేనిది ...

స్థానిక మండలం మొరంపల్లి బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వెంకట నాగ సాయి స్కాలర్ షిప్ కు అర్హత పొందటానికి ప్రధానంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ ఇచ్చిన ఉమాదేవి లీల ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని తల్లిదండ్రులు అన్నారు. అంతమందిలో తన కుమారుడు ఈ స్కాలర్ షిప్ కు సెలెక్ట్ అవటం పట్ల ఎంతో ఆనందాన్ని ఉందని, భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెబుతూ తన కుమారుడికి దీవెనలనందించారు.





# మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం..

### వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన ఓ చిన్నారిపై బిహార్ కు చెందిన ఓ వలస కార్మికుడు లైంగిక దాడికి యత్నించిన ఘటనపై చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రం నుంచి వలస కార్మికుడిగా వచ్చిన కుందల్రామ్ అనే వ్యక్తి సారపాకలోని ఓ కార్మికవాడలో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం ఆ వీధిలో ఆడు కుంటున్న ఓ చిన్నారికి తినుబండరాల ఆశ చూపించి ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. ఆ చిన్నారి ఏడుస్తూ ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడు కుండలరాం పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

# విద్యాశాఖకు మంత్రిని నియమించాలి.. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి..

### రాష్ట్ర అధ్యక్షులు మహేష్




ఖమ్మం ఆర్సి,జూన్25(జనంసాక్షి)
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(%ూణూఖ%) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలుగా వస్తున్న విద్యారంగం మీద దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు కులానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఇది సరైన కాదని అన్ని కులాలకు కలిపి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కామన్ విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వేరువేరు కులాలకు పాఠశాలలను సపరేట్గా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సమానత్వ భావన రాదన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం ఏర్పరిచిన గురుకులాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేక కూనరీలుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్, వాచ్మెన్స్ లేరన్నారు. టీచర్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫిజియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, పాలేరు జేఎన్టీయూ కాలేజీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# మళ్లీ రోహిత్ వేముల రోజుల్లోకి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్..

## సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్

ఖమ్మం టౌన్,జూన్25(జనంసాక్షి)
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ ఎఫ్ ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయి. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి. ప్రజాస్వామ్య వాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము.



## మహిళా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డిహెచ్ఇడబ్ల్యు అవగాహన కార్యక్రమం




ఖమ్మం అర్బన్, జూన్ 25 (జనం సాక్షి) ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని పొన్నేకల్ జడ్పీఎస్ఎస్ హైస్కూల్ మరియు గోవింద్ రాల జడ్పీఎస్ఎస్ హైస్కూల్ లో ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కె రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, ఖమ్మం సిబ్బంది సంకల్ప్/ హెచ్ఇడబ్ల్యు క్రింద 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమ%శ్%  భాగం గా లింగ వివక్షత ను అంతం చేయడానికి మహిళలు మరియు ఆడ పిల్లలు రక్షణ, భద్రతా, సాధికారత గురించి మరియు మహిళల పై జరుగుతున్న హింసను వ్యతిరేకించడానికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎచ్ఈ డబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రథ మరియు సాధికారత కు సంబందించిన చట్టాలు , పథకాలు , సెవలు మరియు అత్యవసర హెల్ప్ లైన్ న%శ్%బర్లు, బెటీ బచావో బెటి పడావో అనే నినాదానికి మనందరం మన వంతు బాధ్యత గా ఆడ పిల్లలను కాపాడాలి మరియు చదివించాలి అలాగే స్థిరమైన రేపటి కోసం మనమంతా లింగ సమానత్వం పాటించాలని, ఆడ పిల్లలను రక్షించడం మరియు చదివించడం కొరకు మనందరం కలిసి పని చేయాలని. మహిళలు మరియు పిల్లలకు సంబంధించిన అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్లు (1098,181,100,112,1930) మరియు సైబర్ క్రైమ్ అవగాహన కూడా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం డిఎచ్ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు ఎస్.డి సమ్రీన్, పి.ప్రమీల, కే సతీష్, సఖి అడ్మిన్ సరిత, కేసువర్కర్ సుమలత భరోసా స్టాఫ్ మరియు షీ టీం స్టాఫ్ మరియు పొన్నెకల్ జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్ గోవింద్రాల జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టీచర్స్ అలాగే అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

## ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి

# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం బ్యూరో, జూన్25(జనంసాక్షి)

ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులను ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు వున్నారు.



# బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా 28న ధర్నా

### - నున్నా నాగేశ్వరరావు




ఖమ్మం అర్బన్, జూన్ 25 (జనం సాక్షి) కేంద్రంలోని %దీజ్రీ% ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాల్లో భారత్ దేశాన్ని పూర్తి స్థాయిలో దివాళా తీసే విధంగా ముమ్మరంగా మోడీ ప్రయత్నం చేస్తున్నట్లు %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో నార్త్ రాష్ట్రాల్లో జనం ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని, కేవలం సౌత్ రాష్ట్రాల్లో వచ్చిన ఓటింగ్ తో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశారని, ప్రజలు ఇచ్చిన తీర్పు ను దృష్టిలో ఉంచుకుని సరియైన పరిపాలన చేయకపోతే తగిన బుద్ధి చెప్పడానికి ఈసారి రెడీగా వున్నారని పేర్కొన్నారు. మందిరం, మసీదు, చర్చి పేరుతో %దీజ్రీ% నాటకాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను నాశనం చేసి అదానీ అంబానీ లకు ఇచ్చే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని ఆరోపించారు. తెలంగాణ లో వున్న బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని, చేస్తామని చెబుతూనే, రాష్ట్రంలోని %దీజ్రీ, దీ=ా%, కాంగ్రెస్ పార్టీలు తనదైన శైలిలో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న ఖమ్మం నగరంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలి..

**మణుగూరు జేఏసీ నాయకుల డిమాండ్**

**అధిక ఫీజు వసూళ్లను కట్టడి చేయాలి..**

**అనుమతులు లేని విద్యాసంస్థలను నిలిపివేయాలి**

**విద్య హక్కు చట్ట ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య**

మణుగూరు జూన్ 25 (జనంసాక్షి):
మణుగూరు మండలంలో చదువు సారెడు బలపాలు దోసెడు అనే సామెత అక్షరాల నిజం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు. చదువుకునే స్థాయి నుంచి చదువుకొనే స్థాయికి తీసుకొచ్చారని మణుగూరు జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రైవేట్ పాఠశాల యజమానులు వారికి ఇష్టం వచ్చిన విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. మణుగూరు మండలంలో రోజు రోజుకు పుట్టగొడుగుల్లా ప్రైవేటు విద్యాసంస్థలు వెలుస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు అందని ద్రాక్షల విద్య వ్యవస్థ ఏర్పడింది. నిబంధనలను విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**మౌలిక సదుపాయాల లేమి:**

విద్యా సంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు తాగునీటి సదుపాయ ,శౌచాలయాలు ,విద్యుత్ సరఫరా,క్లాస్ రూమ్‌లు, ఫర్నిచర్ (బ్యాంచ్‌లు, డెస్కులు, కుర్చీలు),పుస్తకాలు గ్రంథాలయం, లేబొరేటరీలు (సైన్స్, కంప్యూటర్),క్రీడా సౌకర్యాల,సురక్షిత మరియు శుభ్రమైన పర్యావరణం,తల్లి-తండ్రుల సమావేశాలు మరియు శిక్షణా సదస్సుల కోసం హాలులు ఏర్పాటు.. అర్హత కలిగిన బోధన సిబ్బంది, బోధన సామాగ్రి, తదితర వంటి సదుపాయాలు లేకుండా అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

**విద్య హక్కు చట్టం:**

విద్య హక్కు చట్టం (అర్ టి ఈ యాక్ట్) అనేది 2009లో భారతదేశంలో అమలు చేయబడిన చట్టం. ఈ చట్టం ప్రకారం, 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి పిల్లవాడు ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను పొందే హక్కు కలిగి ఉంటాడు. ఉచిత మరియు నిర్బంధ విద్య 6-14 సంవత్సరాల పిల్లలకు ప్రాథమిక విద్యను ఉచితంగా అందించడం మరియు వారిని పాఠశాలకు పంపడం తప్పనిసరి. పేద పిల్లలకు పాఠశాలల్లో ప్రవేశం చదువుకోవడంలో ఏ విధమైన వివక్ష చూపకూడదు. ప్రైవేట్ పాఠశాలలు కూడా తమ సీట్లలో 25 శాతం సీట్లు సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాలి. ఈ చట్టం ద్వారా, ప్రతి పిల్లవాడికి సమానమైన విద్యా అవకాశాలు, నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

**అధికారులు చర్యలు తీసుకోవాలి:**

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నిర్ధారించడం కోసం కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు ప్రకటించి బహిర్గతం చేయాల్సి ఉందన్నారు. కానీ ఆ విధంగా కమిటీ ద్వారా కానీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఫీజులు నిర్ణహించకుండానే పాఠశాల నిర్వహణ జరుగుతుంది. ఇప్పటి వరకు విద్యాసంస్థలపై ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోలేదన్నారు. విద్యార్థులకు విద్యాసంస్థలు అధిక ఫీజుల నియంత్రణ, నాణ్యమైన విద్యా బోధన, మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక తహశీల్దార్, నిరంతర పర్యవేక్షణ చేయగలరని జేఏసీ కోరారు. విద్యా హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తూ, అత్యధిక ఫీజులు వసూలు కట్టడి చేయగలరని స్థానిక తహశీల్దార్ కు మణుగూరు జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో.. మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడె రవి కుమార్ దొర, ఉపాధ్యక్షులు పూనెం రమేష్, ఇర్ప రవి కుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, జేఏసీ కార్యదర్శి పూనెం నాగరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జ జ్యోతి బసు, కృష్ణ, నరేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల పట్టాలు ఇప్పించాలి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించి, ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరుతూ మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డికి మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కుడకుడ శివారులో సర్వేనెంబర్ 126లో గల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే ప్రదేశంలో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల ఇంటి స్థలానికి శాశ్వత పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల సహాయం చేయించాలని కోరుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని నిరుపేదలతో కలిసామన్నారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి నిరుపేదల సమస్యల పరిష్కారం చేస్తామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె వాజిద్, జిల్లా నాయకులు సయ్యద్, పార్టీ నాయకులు పిడమర్తి లింగన్న, ఐతరాజు పద్మ, రాజేష్, నారాయణ, మోహన్, గౌరమ్మ, రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత్తును ఆపకపోతే చిత్తే

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం**

**మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం**

**ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు ర్యాలీ**

**ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్**



దేవరకొండ జూన్ 25 జనంసాక్షి: మత్తు వదలరా ఆ మత్తులో పడితే గమ్మత్తుగా చిత్తవుదవురా అని 50 ఏళ్ల క్రితం ఓ సినీ కవి రాసినట్టుగా యువత పెడదారి పడు తుందని దేవరకొండ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు అన్నారు. నేడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా పట్టణంలో ఎక్సైజ్,పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాధకద్రవ్యాల దుష్ఫలితాలు , వాటి నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించి కళాశాల నుండి మీనాక్షి సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జనం సాక్షితో ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ ముఖాముఖిలో మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అనగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే పదార్థాలు అని, వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని పిలుస్తారని అన్నారు. మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనమని, ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి దూరాలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైందని అన్నారు. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా నల్ల మందు, మార్ఫింగ్, చరస్, కొకైన్, ఎల్ ఎస్ డి, మొదలైన మాదకద్రవ్యాలు చాలా ప్రమాదమని అన్నారు. వీటిని అలవాటు పడిన విద్యార్థులు యువకులు, చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని అన్నారు. ఒక్కసారి దీనికి బానిసైలు అయిన తర్వాత వీనిని సంపాదించడానికి ఎంతటి ఆకృతాలు నేరాలు చేయడానికి అయినా వెనుకాడరని అన్నారు. ఎంతో ఉత్తమమైన లక్ష్యాలను ఎంచుకున్న విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సమాజానికి తెలిపారు.





# పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను వెంటనే ప్రారంభించాలి

నల్లగొండ బ్యూరో, జూన్ 25,(జనం సాక్షి)
ప్రాజెక్టులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూసేకరణ, పునరావాస కేంద్రాలపై రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రత్యేకించి నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ఎక్కడా పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం వాటిని పూర్తి చేయాలని, మొదటి ప్రాధాన్యత తో వాటిని పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులన్నీటిని తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ఆర్డీవోలది ముఖ్యపాత్ర అని అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రతి పనిని ప్రారంభించి ముందుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. పనులు ఆషామాషీగా కాకుండా, ఫలితం లభించే విధంగా చేయాలని అన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, ఒండ్రు మట్టి వంటివి ఆపాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులతో పాటు, ఇరిగేషన్ అధికారులపై సైతం ఉందని అన్నారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ఆస్తులను ఆక్రమించినట్లయితే వాటిని తొలగించడమే కాకుండా, పోలీసులకు సమాచారం అందించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి చెరువులను కాపాడుకునే బాధ్యత ఇరిగేషన్ శాఖ పై ఉందని, ఇందుకు రెవెన్యూ పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే ఇసుక విషయంలో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అనుమతించిన వారు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీలులేదని, ఈ విషయంలో నల్గొండ టీం చురుకుగా పని చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తులన్నింటిని సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందని తెలిపారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు, పనులవారీగా భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులపై సమీక్షించారు. ఈ సమావేశానికి నల్గొండ ఆర్డిఓ రవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్పెషల్ డిప్యూటీ శ్రీదేవి, తహసిల్దారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## రైతుల అభివృద్ధికి కృషి చేయాలి : వేముల వీరేశం

చిట్యాల జూన్ 25(జనం సాక్షి):

**నూతన పాలకవర్గ సభ్యులను అభినందించిన వేముల**

చిట్యాల మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన చైర్మన్ గా ఎన్నికైన వరకంతం నరేందర్ రెడ్డి డైరెక్టర్ లు జిట్టా రవి, చిర్రబోయిన యాదయ్య, రేముడల ఆనంద్, యాసా దేవందరమ్మ, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, జిట్టా యాదయ్య, చిర్రబోయిన రమేష్, పెద్దగోని ముత్యాలు, మాంద్ర గణేష్ ఎన్నికైన చైర్మన్ ను డైరెక్టర్లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అభినందించారు. అనంతరము మాట్లాడుతూ ఉత్పత్తిదారుల సంఘాల పాలకవర్గాలు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రైతు సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు పాడిని పెంచడానికి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడల చిన మల్లయ్య యాదవ్ ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్ బొబ్బలి రామ్ రెడ్డి అమరోజు మదన్



## గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 100 రోజులు స్పెషల్ అవేర్నస్ క్యాంపైన్ లో భాగంగా మంగళవారం పీసీపీఎన్డీటీ, ఏంటీపీ చట్టంపై అవగాహనా కార్యక్రమంను జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అన్నారు. గర్భిణులకు స్కానింగ్ అనేది బిడ్డ ఎదుగుదల తెలుసుకోడానికే తప్ప కడుపులో బిడ్డ జెండర్ తెలిపేందుకు కాదని, అలా తెలుసుకొని ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే ఆడపిల్లని చంపేయడం నేరమని అన్నారు. ఈ సృష్టి ఏర్పాటులో మహిళా యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ నేటి సమాజంలో మహిళల ప్రాధాన్యత గురుంచి వివరిస్తూ ఈ కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీ, మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు పీసీపీఎన్డీటీ, ఏంటీపీ




చట్టం యొక్క తీవ్రతను గ్రామాలలో అందరికి తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జయ, డెమో అంజయ్య, మీడియా ఆఫీసర్లు రిసోర్స్ పర్సన్స్ గా పీసీపీఎన్డీటీ, ఏంటీపీ చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, సఖి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, సంకల్ప - మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# రాత్రిళ్లు పట్టణ రోడ్లపై ఆకతాయిలను యువకులను కట్టడి చేయాలి

## సూర్యాపేట టౌన్ పీఎస్ ను సందర్శించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట టౌన్ పీఎస్ ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రిపూట యువకుల, ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని పట్టణ పోలీసులను ఆదేశించారు. గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పట్టణంలో గంజాయిని నిర్మూలించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని, నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు. పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలని




అన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా పని చేయాలని, నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని అన్నారు. అనంతరం ట్రాఫిక్ పీఎస్, సీసీఎస్ పీఎస్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి, ఎస్‌ఐలు కుశలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఆప్షన్ వన్, టూ ను వదిలేసి అనుచరుల లబ్ధి కోసంఆప్షన్ త్రీ ని ఎంచుకున్నారు

## బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్

నల్గొండటౌన్, జూన్ 25(జనంసాక్షి)
నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ పరిధిలో వెలసిన శ్రీ కళ్యాణ కనక దుర్గమ్మ తల్లి దేవస్థానం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బీజేపీ సీనియర్ నాయకులు హైదారాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కొంపల్లి మాధవి లత ని



శాలువాతో సత్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ అనంతరం దేవస్థానం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని నల్లగొండ బైపాస్ (NH565) రింగ్ రోడ్ ఆప్షన్ -3 ద్వారా దాదాపు 3000 కుటుంబాలు ఎక్కువగా పేద కుటుంబాలు కష్ట పడి సంపాదించుకున్న పాట్లు, ఇల్లు, భూములు కోల్పోతున్నారని చెప్పారు. మంత్రి తక్కువ ఖర్చుతో తక్కువ నష్టంతో ఉన్న ఆప్షన్ -1 & 2 ను వదిలేసి తమ అనుచరుల యొక్క లబ్ధికోసం ఆప్షన్ - 3 ను ఎంచుకున్నారు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, పిల్లి రామరాజు యాదవ్ హైదారాబాద్ పార్లమెంట్ ఇంఛార్జ్ మాధవి లత కు వివరించారు. పిల్లి రామరాజు యాదవ్ భూ నిర్వసితులతో కలిసి మాధవి లతకు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి ఢిల్లీకి వెళ్లి కేంద్ర రోడ్డు &రవాణా శాఖమాత్యులు నితిన్ గడ్కరీ తో మాట్లాడి భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటానని చెప్పారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్ నగర్, నవంబర్ 25 (జనం సాక్షి):
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు, దుష్ఫలితాలు, వాటిని విక్రయించినా, వినియోగించినా చట్టం ప్రకారం ఎదురు కాబోయే సాధక బాదకాలను పలువురు న్యాయవాదులు ఈ సదస్సులో విద్యార్థిని, విద్యార్థులకు సవివరంగా వివరించి వారికి మాదక ద్రవ్యాల వినియోగం పట్ల పూర్తి అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. న్యాయవాదులు, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ మంగవారం జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు మొదలగు అంశాల






గురించి చర్చించారు. కోర్టు అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాంతి భద్రతలు, జిల్లా స్థితిగతులు, ఇంటలిజెన్స్ నిఘా, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై చర్చించారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయంతో సమర్థవంతంగా పని చేయించాలని అన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించండి

చిట్యాల జూన్ 25(జనంసాక్షి):
ప్రభుత్వపరంగా ఫ్రీ ప్రైమరీ అనుమతులు ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులు ప్రైవేటు విద్యాసంస్థల కు మొగ్గు చూపుతున్నారని అంగన్వాడీ టీచర్లు అన్నారు. మంగళవారం నాడు చిట్యాల మండలం మండల విద్యాధికారి కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ చిట్యాల మండలము లో మొత్తము 52 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి 52 అంగన్వాడీ కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను పంపించడం లేదు. అందరూ ప్రైవేట్ స్కూల్స్ బస్సులలో పిల్లలను పంపించడం జరుగుతుంది. ఎందుకనగా ప్రతి గ్రామానికి ప్రైవేట్ స్కూలు బస్సు వెళ్లడం ముఖ్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ఫ్రీ ప్రైమరీ స్కూల్స్కు అనుమతి ఇవ్వడం వలన తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలు నిండే వరకు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుంది. శారీరకంగా మానసికంగా మస్తిష్కము అభివృద్ధి చెందడం జరుగుతుంది ముఖ్యంగా పిల్లలకు ఆటలలో పాటలలో ప్రావీణ్యత కల్పించడం జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలు చదువు నిర్భయ చదువును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దీనివలన అంగన్వాడీ కేంద్రాలు మూసివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ప్రైవేట్ యాజమాన్యానికి ఐదు సంవత్స రాల నిండిన పిల్లలను తీసుకోవాలని ప్రభుత్వం తరపున తెలియజేయాలని ఎంఈఓ కూకుంట్ల నర్సింహను అభ్యర్థించడం జరిగింది. ఎంఈఓ కార్యా లయ సిబ్బంది వరలక్ష్మి, సరిత కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. అధ్యక్ష కార్యదర్శులు దాడి అరణ, పైళ్ళ పద్మ, లలిత, అలివేలు మంగ, జానకమ్మ, పరమేశ్వరి, అండాలు భాగ్యమ్మ, నాగమణి, పుష్పలత ధనమ్మ, మంగమ్మ, సరిత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ లో ఫీజు రాయితీ

నల్లగొండటౌన్, జూన్ 25(జనంసాక్షి)
నల్లగొండ జిల్లాలో నీ వివిధ ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజులో 50% రాయితీనిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రొసీడింగులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టీఈయుడబ్ల్యూజ (ఐజేయు)నాయకులకు డిఇ వో ప్రొసీడింగ్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వడం కోసం నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వాలని పాఠశాలల యాజమాన్యానికి సూచించారు. అనంతరం టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఫీజులో రాయితీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ తో పాటు డీఈఓ స్పందించి వారం రోజుల్లోనే ప్రొసీడింగ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రామకృష్ణ, రాష్ట్ర జిల్లా నాయకులు అబ్బోజుమదనాచారి, పోట్టుతు ముత్తు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

